

మెదడుకు.. మేతేనా?

# కరెంట్ మీటర్

1. జ్యోత్స్న చిన్నప్ప తర్వాత 15 ఏండ్లకే జాతీయ సీనియర్ స్క్వాష్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలుచుకుని వార్తల్లో నిలిచిన క్రీడాకారిణి ఎవరు?

2. కుటుంబ తగాదాలతో ఓ భారతీయ వ్యాపార సంస్థ ఇటీవలి కాలంలో వార్తల్లో నిలిచింది. గౌతమ్ సింఘా నియా-నవాజ్ మోడీ దంపతుల విడాకుల వ్యవహారంతో రచ్చకెక్కిన ఆ ప్రముఖ వస్త్ర పరిశ్రమ దిగ్గజం ఏది?

3. పాకిస్తాన్ అత్యున్నత పౌర పురస్కారం పేరు.. 'నిశాన్-ఎ-పాకిస్తాన్'. ఇటీవల ఓ భారతీయుడికి ఈ పురస్కారాన్ని ప్రకటించారు. ఆయన ఎవరు?

4. సాహిత్యంలో ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్‌ను 2023 సంవత్సరానికి ఐర్లాండ్ రచయిత పాల్ లించ్ దక్కించుకున్నారు. ఏ నవలకు ఈ బహుమానం వచ్చింది?

5. చైనా షాన్‌డాంగ్ ప్రావిన్స్‌లోని కింగ్‌డావ్ నౌకాశ్రయం నుంచి అతిపెద్ద ప్రయాణికుల నౌక 26వ తేదీన అంతర్జాతీయ పర్యటనకు బయల్దేరింది. చైనాలో అతిపెద్ద క్రూయిజ్ నౌకగా పేరుగాంచిన ఆ ఓడ పేరేంటి?

6. సుప్రీంకోర్టు తొలి మహిళా న్యాయమూర్తిగా రికార్డు సృష్టించిన ప్రముఖ న్యాయకోవిదురాలు నవంబర్ 23న మరణించారు. హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో న్యాయమూర్తిగా, తమిళనాడు గవర్నర్‌గా సేవలందించిన ఆమె పేరేంటి?

7. 51వ అంతర్జాతీయ ఫిల్మ్ అవార్డుల్లో 2023 సంవత్సరానికి డైరెక్టరేట్ అవార్డును ఓ ప్రముఖ సీరియల్ నిర్మాతకు ప్రకటించారు. ఈ పురస్కారం పొందిన తొలి భారతీయ మహిళగా వార్తల్లో నిలిచిన ఆమె పేరేంటి?

8. మనుషులకు నోట్లో 32 పండ్లు ఉండటం సహజం. అయితే, ఏకంగా 38 పండ్లతో ప్రపంచంలో అత్యధిక దంతాలు కలిగిన మహిళగా ఒక భారతీయురాలు ఇటీవల గిన్నిస్ రికార్డు సాధించారు. ఆమె ఎవరు?

9. వివిధ రాష్ట్రాలకు చెందిన 20 మంది శిల్పకారులు మూడు నెలలపాటు శ్రమించి ఇనుప స్తంభాలు, లోహపు వ్యర్థాలతో అయోధ్య రామమందిరం నమూనాను తయారుచేశారు. ఇది ఎక్కడ ఉంది?

10. కహానీ హమ్ సబ్‌కే, నాగిన్, ముకాబ్‌లా తదితర చిత్రాలకు దర్శకుడిగా.. గోరా ఔర్ కాలా, డంకా, లుటేరా, దుల్హాభట్టి మొదలైన సినిమాలకు నిర్మాతగా వ్యవహరించిన ఓ సినీ ప్రముఖుడు ఇటీవల మరణించారు. ఆయన ఎవరు?





## జవాబులు

1. అనాహత్ సింగ్
2. రేమండ్ గ్రూప్
3. ముంబయి కేంద్రంగా పనిచేసే దావూదీ బోహ్రా ఇస్లామిక్ సంస్థ అధిపతి సైద్నా ముఫద్దాల్ సైఫుద్దీన్
4. ప్రాఫెట్ సాంగ్
5. మెడిటరేనియా
6. జస్టిస్ ఫాతిమా బీవి (96)
7. హిందీ సీరియల్స్ నిర్మాత ఏక్తా కపూర్
8. కల్పన బాలన్
9. మధ్యప్రదేశ్‌లోని ఇండోర్‌లో
10. రాజ్‌కుమార్ కోహ్లి (93)